శిబిరాలు ఆత్మస్థైర్యాన్ని నింపుతాయి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వీ పాటిల్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 27: ఉచిత ఉపకరణాల శిబిరాలు దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు దోహదపడుతాయని కలెక్టర్ జితేష్ వీ పాటిల్ అన్నారు. అలింకో, సమగ్ర శిక్ష జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆనందఖని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. దివ్యాంగులు మానసికంగా కృంగిపోకుండా వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచేందకు కృషి చేయాలన్నారు. శిబిరంలో అందించిన పరికరాలు దివ్యాంగులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ సైదులు, రిసోర్స్ పర్సన్స్, ఉపాధ్యాయులు, వైద్యులు పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్ డిపాజిట్ అయ్యేలా చూసుకోవాలి

ఇల్లెందు రూరల్, ఆగస్టు 27: ఉద్యోగులు 2023 వరకు సీఎంపీఎఫ్ డిపాజిట్ అయ్యేలా చూసుకోవాలని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. మంగళవారం జీఎం కార్యాలయంలో ఉద్యోగులకు సీఎంపీఎఫ్ పాసు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఎస్సీ వర్క్‌షాప్ నాగరాజు నాయక్, అధికారులు మహేష్, సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అధికారికి సన్మానం

సన్మానిస్తున్న ఏరియా జీఎం జాన్ ఆనంద్

ఇల్లెందు రూరల్, ఆగస్టు 27: బదిలీపై వెళ్తున్న అధికారిని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ సత్కరించారు. మంగళవారం జీఎం కార్యాలయంలో క్వాలిటీ విభాగంలో పనిచేస్తున్న ఎస్ఈ నాగ రమేష్‌కు శాలువా కప్పి సన్మానించారు. ఎస్వోటూ జీఎం మల్లారపు మల్లయ్య, ఇంజినీర్ నర్సింహారాజు, సేఫ్టీ అధికారి రామస్వామి, అధికారులు కృష్ణమోహన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 27: కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో లే అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం కింద దరఖాస్తు చేసిన దరఖాస్తుల పరిశీలనను మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్ స్వామి తనిఖీ చేశారు. బూడిదగడ్డ ఏరియా, మెయిన్ హాస్పిటల్ ఏరియాలో దరఖాస్తులు వెంటనే మీ ప్లాట్లను హద్దులు కనిపించే విధంగా చదును చేసుకోవాలని సూచించారు. 656 ధరఖాస్తులు రాగా, ఇప్పటి వరకు 302 దరఖాస్తులను పరిశీలించామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో టీపీవో అబ్దుల్ ఖాదర్, ఆర్ఐ అబ్దుల్ ఆలీం, ఇరిగేషన్ ఏఈ రాధిక, జూనియర్ అసిస్టెంట్ రామ్మూర్తి పాల్గొన్నారు.

రుణమాఫీ కోసం దరఖాస్తు చేసుకోవాలి

పాల్వంచ రూరల్, ఆగస్టు 27: రుణమాఫీ కాని రైతులు తిరిగి తమ అర్హత కోసం వ్యవసాయ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత ఆర్డీవో కార్యాలయంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో రైతులతో మాట్లాడారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయుటకొని **పసుపులేటి జనార్దన్ ఫణీంద్ర**, S/o : **రామస్వామి, వయస్సు : 25** సం॥లు, **వృత్తి :** వ్యాపారం, **నివాసం :** ఇ.నెం. **8-31,** గౌడ బజార్, అశ్వరావుపేట మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు ఆగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం, సబ్ రిజిస్ట్రారు వారి యిలాఖా కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, అశ్వారావుపేట గ్రామ పంచాయితీ, గ్రామ కంఠం దాఖలా చిన్నంశెట్టి బజార్ యందు నేను మీకు విక్రయించిన ఇ.నెం: **2-142/2** (Ass.No: **3163**) దాఖల ACC రేకుల కప్పుతో కూడిన ఇల్లు అందుకు అనుభందమైన ఖాళీ స్థలంతో సహా గల దాని మొత్తం వైశాల్యం: **438.22** చ॥గ॥లు మరియు ఇందులో నిర్మాణమైన ACC రేకుల కప్పుతో కూడిన ఇల్లు కట్టుబడి వైశాల్యం: **200.00** చ॥అ॥, **డాక్యుమెంట్ నెం: 728/2024** గల సదరు ఆస్తికి హద్దులు : **తూర్పు :** వర రాము గారి ఇల్లు, **పడమర :** రామిసెట్టి రాజు గారి ఇల్లు, **ఉత్తరం :** స్వంత దారి, **దక్షిణం :** వాసబోయిన నాగేంద్ర రావు గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

పామాయిల్ రైతులను ఆదుకోవాలి

అశ్వారావుపేట, ఆగస్టు 27: తెలంగాణ రైతులు నష్ట పోకుండా ప్రభుత్వం ఆదుకొనేలా చర్యలు చేపట్టాలని, పామాయిల్ రైతులకు ఆర్థిక నష్టం కలగకుండా ఆయిల్ ఫెడ్ చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆయిల్ ఫెడ్ అశ్వారా వుపేట జోన్ ఆయిల్ ఫామఖ గ్రోవర్స్ సొసైటీ సభ్యులు కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని హార్టికల్చర్ కార్యాలయంలో కమిషనర్, ఆయిల్ ఫెడ్ ఎండీ యస్మీన్ భాషాను సంఘం అధ్యక్షుడు తుంబూరు ఉమా మహేశ్వరావు, కార్యదర్శి కె పుల్లయ్య కలిసి పామాయిల్ రైతుల సమస్యలను వివరించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

అమ్మకం

★శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సత్తుపల్లి బ్రాంచి వారి ఈ క్రింది వాహనములు అమ్మకమునకు కలవు. AP26TJ 0033 - TATA LPT 3118 / 2017, AP31TE 9536 - AL 3118 IL FBT-T / 2015 , TS04ER 9063 - 5310 HARVESTER / 2017, TS05EP 7034 - 5310 HARVESTER / 2016, TS04UB - 6645- SWARAJ 735FE / 2016, AP16FL -0003 - SWIFT DZIRE VD / 2018, AP27TZ -2497- TATA LPT 3718 / 2018, సంప్ర : 9666382345 & 9000014364. గమనిక : ప్రకటన తేదీ నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తించును.
KMM

CHANGE OF NAME

★I, DARA NARASIMHA RAO, R/o. 5-25, Main Road, Nr. District Coperative Bank, Dammapeta, Bhadradri Kothagudem-507 306, TS. Changed My Name as DARA LAXMI NARASIMHA RAO, S/o. Dara Nagabhushanam.
NT-334702

★I, DARA RANI, R/o. 5-25, Main Road, Nr. District Coperative Bank, Dammapeta, Bhadradri Kothagudem-507 306, TS. Changed My Name as DARA PADMA RANI, W/o. Dara Laxmi Narasimha Rao.
NT-334702

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

కవితకు బెయిల్ మంజూరు పట్ల సంబురాలు

లక్ష్మీదేవీపల్లి: స్వీట్లు తినిపించుకుంటున్న నాయకులు, చుంచుపల్లి: సంబురాల్లో బీఆర్ఎస్ నాయకులు, అశ్వారావుపేట టౌన్: సంబురాలు చేసుకుంటున్న నాయకులు

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 27: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మంగళవారం బెయిల్‌పై విడుదల కావడంతో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. పటాకులు కాల్చి స్వీట్లు తినిపించుకున్నారు. సంబురాల్లో కొల్లు పద్మ, శేషాద్రి వినోద్, మునీర్, నక్క మధు, రాంకోటి, నాగబాబు, రాజవరపు మురళి, తుంపిరి ప్రసాద్, బానోత్ రవి, లావుడ్యా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మాజీ ఎమ్మెల్యే మెచ్చా హర్షం

దమ్మపేట, ఆగస్టు 27: ఎమ్మెల్సీ కవితకు సుప్రింకోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తెలంగాణ ప్రయోజనాలే కేసీఆర్, కవితకు ప్రధానమని పేర్కొన్నారు. ఇక నుంచి ప్రజా సమస్యలపై కవిత గళం ఇప్పుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

చుంచుపల్లిలో..

చుంచుపల్లి, ఆగస్టు 27: బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు సంకుబాపన అనుదీప్ ఆధ్వర్యంలో కవితకు బెయిల్ మంజూరైన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు నిర్వహించారు. మిఠాయిలు పంచి, పటాకులు కాల్చారు. బావు సతీష్, రాజేంద్రప్రసాద్, బాచీ, జయరాం, వసీం, ఉమర్ పాల్గొన్నారు.

అశ్వారావుపేట టౌన్..

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 27: కవితకు బెయిలు రావడం, విడుదల కావడంతో బీఆర్ఎస్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ మాట్లాడుతూ.. రాజకీయాల్లో ఇలాంటి కక్షపూరిత కేసులు పెట్టి ప్రతిపక్షాలను బెదిరించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. కార్యక్రమంలో వెంకన్న, శ్రీరామ్మూర్తి, నారం రాజశేఖర్, చరణ్, ఆనంద్, హరి, మోహన్ పాల్గొన్నారు.

టేకులపల్లిలో..

టేకులపల్లి, ఆగస్టు 27: కవితకు కోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక బీఆర్ఎస్ కార్యాలయం ఎదుట పటాకులు కాల్చి సంబురాలు చేశారు. లక్కినేని సురేందర్‌రావు, బొమ్మర్ల వరప్రసాద్‌గౌడ్, బోడ బాలునాయక్, బానోత్ రామా, కుమ్మరి కిరణ్‌కుమార్, భూక్యా లాలునాయక్, తేజావత్ రవి, మౌలానా, బాలకృష్ణ, కిరణ్, భూక్యా చందర్, బోడ చందర్, జర్పుల రాజు, బానోత్ రవికుమార్, జాటోత్ నరేష్, బోడ రమేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై కళాజాత

ఇల్లెందు రూరల్, ఆగస్టు 27: మండల పరిధిలోని రొంపేడు ఆసుపత్రి ఆవరణలో సీజనల్ వ్యాధులపై కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు సాయిదేవ్ మాట్లాడుతూ.. విషజ్వరాలు సోకి ఎవరైనా ఆసుపత్రికి వస్తే వారిని కంగారు పెట్టకుండా ధైర్యం చెప్పి చికిత్స అందించాలన్నారు. హెచ్ఈవో రాజు, సారధి టీమ్ లీడర్ బాలు, నందు, ముసా, నరేంద్ర, స్నేహా, నీలా, కుమారి, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

అలుగు నిర్మాణం చేపట్టాలి

చండ్రుగొండ, ఆగస్టు 27: మండలంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టు అయినా వెంగళరావు ప్రాజెక్టు అలుగు నిర్మాణం వెంటనే చేపట్టాలని టీడీపీ అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి కట్రం స్వామి దొర డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. అలుగు నిర్మాణం చేపట్టి, పూడికను తొలగించాలని కోరారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 27: విద్యార్థులు ఇష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దూపకుంట్ల దుర్గారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని పేట మాలపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శీమకుర్తి చక్రధర్ రావు సహాయంతో నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు, బాక్స్‌లు, పాఠశాలకు కుర్చీలను అందజేశారు. యూఎస్ ప్రకాష్‌రావు, సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి బ్రహ్మారావు, కొఠారు చలపతిరావు, శీమకుర్తి వెంకటేశ్వరావు, కంచర్ల రమేశ్, కంచర్ల రామారావు, చల్ల రామారావు, పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరం

టేకులపల్లి, ఆగస్టు 27: సులానగర్ పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో గిరిజన మారుమూల ప్రాంతాలైన బర్లగూడెం, చర్లపల్లి, జేత్యాతండా, పాతతండా, కుంటల్ల, సామ్యతండా, పెట్రాంచెలక, ఎర్రాయిగూడెం, బోడు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఆర్టీసీ డిపో ఎదుట నిరసన

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 27: ఆర్టీసీలో కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త జేఏసీ పిలుపులో భాగంగా మంగళవారం కొత్తగూడెం డిపో ఎదుట నిరసన వ్యక్తం చేశారు. టీఎంయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్, ఎన్ఎంయూ, టీఎంయూ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న బాండ్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వరప్రసాద్, భాస్కర్‌రావు, వేణుగోపాల్, ఖాజా మోహినుద్దీన్ పాల్గొన్నారు.

విశ్రాంతి ఉద్యోగుల భవనానికి నిధులు కేటాయించాలి

చండ్రుగొండ, ఆగస్టు 27: రిటైర్డు ఉద్యోగుల భవన నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని, అవకాశం ఉంటే నిధులు కేటాయించాలని రిటైర్డు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గండుగులపల్లిలో ఎమ్మెల్యే ఆదినారాయణకు వినతిపత్రం సమర్పించారు. కే సుధాకర్‌రావు, ఎస్ రామకృష్ణచారి, ఎస్‌కే మస్తాన్ పాల్గొన్నారు.

మండలంలో ఎమ్మెల్యే జారే సుడిగాలి పర్యటన

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 27: మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సుడిగాలి పర్యటన చేశారు. మంగళవారం పలు గ్రామాల్లో పర్యటించి 55మందికి కల్యాణలక్ష్మి, 11 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం ఇటీవల గండిపడిన పెదవాగు ప్రాజెక్టు వద్ద నిర్మిస్తున్న రింగ్ బండ్ నిర్మాణ పనులను పరిశీలించారు. గుమ్మడవల్లిలోని సబ్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వైద్యం అందుతున్న విధానంపై ఆరా తీశారు. తహసీల్దార్ కృష్ణప్రసాద్, నాయకులు ప్రమోద్, తుమ్మా రాంబాబు, చిన్నంశెట్టి సత్యనారాయణ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జారే

పరిమితికి మించి వైద్యం చేయవద్దు

ఇల్లెందు రూరల్, ఆగస్టు 27: గ్రామీణ వైద్యులు పరిమితికి మించి వైద్యం చేయవద్దని డీఎస్పీ చంద్రభాను అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గ్రామీణ వైద్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్ఎంపీ వైద్యులు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, ఎవరైనా పరిమితికి మించి చికిత్స చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు నాగుమీర పఠాన్, సూర్యం, గ్రామీణ వైద్యులు యాకూబ్‌పాష, రాయల శ్రీనివాస్, వసంతరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ చంద్రభాను

కుమ్రుం భీం విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలి

దుమ్ముగూడెం, ఆగస్టు 27: కొమ్రుం భీం జయంతి, వర్ధంతిని జరుపుకునేందుకు మండలంలోని ములకపాడు సెంటర్‌లో కుమ్రుం భీం విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం స్థలం కేటాయించాలని ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక గౌరవ అధ్యక్షుడు కొమరం దామోదరరావు కోరారు. మంగళవారం ములకపాడులో సోయం కామరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ములకపాడు జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహం పక్కనే ఉన్న స్థలాన్ని పరిశీలించామన్నారు. అక్కడ స్థలాన్ని కేటాయించాలని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అశోక్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఆర్ఐ లక్ష్మయ్య, సర్వేయర్‌ను తహసీల్దార్ అక్కడకు పంపించి స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు కుంజా శ్రీనివాసరావు, కణితి రాముడు, ముర్రం వీరభద్రం, కారం పుల్లయ్య, మాజీ జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి, వర్సా ముద్దరాజు, తునికి కామేశ్వరరావు, సోందె మల్లుదొర, తెల్లం శ్రీనివాసరావు, వాగి కృష్ణ, పర్శిక కోటేశ్వరరావు, బొర్రయ్య, కారం గోపాల్, కణితి ముత్తయ్య, సరియం వీర్రాజు ఉన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

టేకులపల్లి, ఆగస్టు 27: మండలంలోని ముత్యాలంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం డి.రాంచందర్‌సింగ్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన మాజీ కాంప్లెక్స్ హెచ్ఎం ఎం.మంగీలాల్, ఉపాధ్యాయులు రాజ్ కుమార్, రవి, మాధవి, పద్మ, అరుణకు మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో ఠాగూర్ రాంసింగ్, మండల నోడల్ అధికారి ఏ.జగన్, హెచ్ఎం రాంచందర్‌సింగ్, మోతీలాల్ పాల్గొన్నారు.

రైతులు అధికారులకు సహకరించాలి

టేకులపల్లి, ఆగస్టు 27: రుణమాఫీ కానీ రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయడానికి గ్రామాల్లోకి వస్తున్న వ్యవసాయ అధికారులకు సహకరించాలని ఇల్లెందు ఏడీఏ జీ.లాల్‌చంద్ అన్నారు. మంగళవారం మండలంలోని ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు రైతు వేదికలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఏవో అన్నపూర్ణ, ఏఈవోలు శ్రావణి, విశాల, భాగ్యశ్రీ, రమేష్, ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 27: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పదో వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ అన్నారు. రామవరం 14 నంబర్ ఏరియా యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఏఎన్ఎంలు రావుల కవిత, తార, ఆశాలు భవాని, ఆఫీస్, సబార్డినేట్ సుదర్శన్, అంగన్‌వాడీ టీచర్ సరోజ పాల్గొన్నారు.

ప్రమాదమని తెలిసినా.. పట్టించుకునే వారేరి

రామవరం, ఆగస్టు 27: సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని మార్కెట్ ఏరియా సెంటర్‌లో వినాయకుని మంటపాన్ని ఏర్పాటు చేశారు. విద్యుత్ తీగెలు కిందికి వేలాడుతూ ప్రమాద భరితంగా ఉన్నాయి. వినాయక మంటపానికి విద్యుత్ తీగెలు తాకే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదం జరగకుండా తీగలను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

కాంట్రాక్టు కార్మికుల పొట్ట కొట్టడం అన్యాయం

ఇల్లెందు రూరల్, ఆగస్టు 27: ఇల్లెందు ఏరియా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పొట్టకొట్టడం అన్యాయమని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యా కూబ్ షావలి అన్నారు. మంగళవారం జేకే 5 ఓసీలో అధికారులు నిర్వాసితులను తీసుకొచ్చి కాంట్రాక్టు కార్మికుల ను విధుల నుంచి వెళ్లిపోమ్మనడం అన్యాయమన్నారు. కె. సారయ్య, నజీర్, దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, మల్లెల వెంకటేశ్వర్లు, పాయం వెంకన్న విజయ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ శంకుస్థాపనకు రావాలని మంత్రి తుమ్మలకు ఆహ్వానం

మంత్రి తుమ్మలను సత్కరించి మెమోంటో అందజేస్తున్న సేవ్ భద్రాద్రి బాధ్యులు

బూర్గంపహాడ్(భద్రాచలం), ఆగస్టు 27: భద్రాచలంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో సేవ్ భద్రాద్రి కమిటీ ఆధ్వర్యం లో ఈనెల 28న నిర్మించతలపెట్టిన మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావును సేవ్ భద్రాద్రి నిర్వాహకులు మంగళవారం దమ్మపేట మండలం గండుగులపల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను అందజేసి శాలువాతో సత్కరించారు. తుమ్మలను కలిసిన వారిలో సేవ్ భద్రాద్రి అధ్యక్షుడు పాకాల దుర్గాప్రసాద్, సభ్యులు ఎస్‌కే రసూల్, యశోద రాంబాబు, షేక్ అజీమ్, పచ్చనీలం మునికేశవ, భీమవరపు వెంకటరెడ్డి, ఉన్నారు.

రామయ్య సన్నిధిలో కృష్ణాష్టమి వేడుకలు

బూర్గంపాడు (భద్రాచలం), ఆగస్టు 27: శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని భద్రాద్రి రామయ్య సన్నిధిలో మంగళవారం సాయం త్రం నిర్వహించారు. 5 గంటలకు ఆరాధన, 5.30 గంటలకు దర్బార్, 7 గంటల నుంచి కృష్ణావతార వైభవం, శ్రీకృష్ణ స్వామికి అభిషేకం, పూజ, అవతార విశిష్టత ప్రవచనం, లాలలు, జోలలు, విశేష ప్రసాదం నివేదన తదనంతరం తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

బూర్గంపహాడ్(భద్రాచలం), ఆగస్టు 27: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం సీతారాములకు అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. గాలిగోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు చేశారు. స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి నిత్యకల్యాణం జరిపారు.

పర్ణశాలలో ఉంజాలోత్సవం

పర్ణశాల, ఆగస్టు 27: శ్రీకృష్ణాష్టమి సందర్భంగా పర్ణశాల రామాలయంలో స్వామివారికి ఉంజాలోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం అర్చకులు నిర్వహించారు. ఉదయం ఐదు గంటలకు స్వామికి పంచామృతాభిషేకం, సాయంత్రం తిరువారాధన, అనంతరం స్వామికి పట్టు వస్త్రాలు అలంకరించి ఆలయ ప్రాంగణంలో ఉంజాలోత్సవం నిర్వహించారు. ఆలయ అధికారి అనీల్‌కుమార్, ముఖ్య అర్చకులు మదన్మోహన్ ఆచార్యులు, అర్చకులు నరసింహారావులు పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు పర్ణశాల దేవాలయంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

విజయభవానీ అమ్మవారికి 'సారె'

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 27: మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీలో మేల్ ముత్తూరు విజయభవానీ అమ్మవారికి మంగళవారం మహిళలు సార సమర్పించారు. చలివిడి, పసుపు, కుంకుమ, గాజులు, అరటిపండ్లు, స్వీట్లు, పాయసం వంటి పదార్థాలు నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ఆలయ నిర్వహకులు మహిళలకు గాజులు, కుంకుమ పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అమ్మవారి సార పూజా కార్యక్రమానికి నారంవారిగూడెం, అచ్యుతాపురం,మొద్దులగూడెం,అశ్వారావుపేట, ఆంధ్రప్రదేశ్‌లోని పలు గ్రామాల నుంచి మహిళలు భారీగా తరలివచ్చారు. ఆలయ నిర్వహకులు గేదల విష్ణుమూర్తి, ఆనంద్, సురేష్‌నాయుడు భక్తులకు ఇబ్బందులు లేకుండా వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

మహిళలు అన్ని రంగాల్లో సమానంగా ఉండాలి

పాల్వంచ రూరల్, ఆగస్టు 27: మహిళలు తమ ప్రతిభను అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ఉండాలని లక్ష్మీదేవిపల్లి (ఎస్) ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అన్నారు. కళాశాలలో మంగళవారం మహిళా సమానత్వ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. మహిళలు పురుషులతో సమానమని చాటి చెప్పేందుకే మహిళా సమానత్వ దినోత్సవాలు ని